@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం, 11 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04



# రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్



## డిసెంబర్ 3న బీజేపీ సర్కార్ ఏర్పాటు

- విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తాం
- తెలంగాణలో ఇప్పటికీ రజాకర్ల పోకడలు
- తెలంగాణను కాపాడేది బీజేపీ మాత్రమే
- కేటీఆర్‌ని సీఎం చెయ్యడమే కేసీఆర్ లక్ష్యం
- బీఆర్ఎస్ సర్కార్‌పై అమిత్ షా ధ్వజం

ఆదిలాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడమే ఆలస్యం భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. ఎలాగైనా ఎన్నికల్లో గెల వాలని పరితపిస్తున్న కాషాయదళం.. వరుస బహిరంగసభలతో దూ సుకెళ్తోంది. డబుల్ ఇంజన్ సర్కారు నినాదంతో ప్రజలను ఆకట్టుకు నేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఎన్నికల షెడ్యూల్ విడు దలైన తర్వాత మొదటి సారి రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాషాయదళంలో ఫుల్ జోష్ నింపారు. పదేళ్లుగా గిరిజన వర్సిటీ తెలంగాణాలో ఏర్పాటు చెయ్యాలని మోదీ ప్రయత్ని స్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్థలమే ఇవ్వలేదని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో

మిగతా వివరాలు 2లో..

ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన జనగర్జన సభలో పాల్గొన్న అమిత్ షా అధికారపార్టీ బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కార్ వస్తే విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణకు డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని.. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అక్కడా, ఇక్కడా మోదీయే ఉంటారంటూ వివరించారు.

## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడిన మోదీ సర్కార్

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

2

## అభినవ సర్దార్ పటేల్ అమిత్ షా..

- నిజాం కేసీఆర్ మెడలు వంచడం ఖాయం
- తన గురువు కెసిఆర్ కనిపించడం లేదు
- ఆదిలాబాద్ సభలో బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

2 లో



ఇండిపెండెంట్ అభ్యర్థిగా

## పోటీ చేస్తా

- 16న బీఆర్ఎస్‌కు రాజీనామా
- రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్

2



బీఆర్ఎస్‌తో సీపీఎంకు ఎలాంటి

## సంబంధాల్లేవు

రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:

తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీతో తమ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. మిగతా 2లో..

ఎన్నికల ప్రవర్తనా నియమావళి

## అమలుకు కసరత్తులు

- ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడి



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలుకై వచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలకు అనుగుణంగా ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆయా ప్రతిపాదనలకు సంబంధించి సంబంధిత కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సభ్యులుగా, జీఏడీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని వివరించారు. మిగతా 2లో..

కాంగ్రెస్‌తో రాజకీయ

## అవగాహన కుదిరింది

- ఇంకా సీట్ల విషయమే కుదరలేదు
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అవగాహన కుదిరిందని.. ఇంకా సీట్ల విషయమే కుదరలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. సీపీఐ, సీపీఎం చెరో ఐదు సీట్లు చొప్పున ప్రతిపాదన పెట్టామని వివరించారు. హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో.. సీపీఐ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నుంచి ఇంకా ఎలాంటి సమాధానం రాలేదని తెలిపారు. హైదరాబాద్‌లోని

మిగతా 2లో..

కుల వృత్తులు పూర్వ వైభవం

## తీసుకొచ్చిన మహానేత కేసీఆర్



- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, (నేటి ఫోకస్ న్యూస్) -అక్టోబర్ 10:

కుల వృత్తులు పూర్వ వైభవం తీసుకువస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్. ఎన్నికల నగారా నిన్ననే మోగింది. మొట్టమొదటి సమావేశం గౌడ కుల బాంధవులతో జరురుకోవటం సంతోంగా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కంటేశ్వర్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు గౌడ కులస్తులను

మిగతా 2లో..



కేసీఆర్ హ్యాట్రిక్

## ఖాయం

- బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్
- మంత్రి హరీశ్‌రావు ధీమా

2

## పొత్తులపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి

- మీడియా సంయమనం పాటించాలి
- అభ్యర్థుల ఎంపిక ఇంకా కొనసాగుతోంది
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:



పొత్తులపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థుల ఎంపిక వార్తలపై మీడియా సంయమనం పాటించాలని కోరారు. 'అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంకా కొనసా గుతోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్‌కు ఓ విధానం ఉంది. అన్ని అంశాలు బేరీజు వేసుకున్నాకే అభ్యర్థిత్వం ఖరారవుతుంది. ప్రస్తుతం ఎమ్మెల్యే టికెట్లపై మాత్రమే నిర్ణయం తీసుకుంటున్నాం. కాంగ్రెస్ నేతలకు ఇంకా అనేక అవకాశాలు ఉన్నాయి. ఎంపీ,ఎమ్మెల్సీ, ఇతర పదవులు.. ఇలా చాలా అవకాశాలున్నాయి. పార్టీ కోసం పనిచేసిన వారిని తప్పకుండా గుర్తించి గౌరవిస్తాం. కొందరు ఐఏఎస్ అధికా రులు భారాస కోసం పనిచేస్తు న్నారు. అనేక హోదాల్లో రిటైరై న వారిని భారాస కోసం పనిచేసే అది, కారులు

మిగతా వివరాలు 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాదరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TELUGU TV

# రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలన్నారు షా. డిసెంబర్ 3న తెలంగాణలో ఎగరబోయేది బీజేపీ జెండానే అంటూ అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా జలాల పంపిణీ కోసం కేసీఆర్ చేసిన ప్రయత్నం ఏమీ లేదం టూ అమిత్‌షా ఫైర్ అయ్యారు. తెలంగాణకు న్యాయం చేసేలా ట్రెబ్యునల్ ఏర్పాటు చేసింది మోదీ మాత్రమేనన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీని నడిపిస్తోంది కేసీఆర్ కాదు.. మజ్లిస్ పార్టీ పెద్దలంటూ అమిత్ షా విమర్శించారు. కారు, స్టీరింగ్ అంటూ తనదైన స్టయిల్లో వ్యంగ్యంగా మాట్లా డారు. తెలంగాణ నెం.1 అంటూ పదేపదే బీఆర్ఆర్ నేతలు చెబుతున్నారని, కానీ, అవినీతిలో, మహిళలపై దాడుల్లో, రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెం.1గా నిలిచిందంటూ అమిత్‌షా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికా రంలోకి వస్తే హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లాలో తెలంగాణ విమోచనా దినోత్సవం అధికారికంగా జరుపుతామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటి ంచారు. అదేవిధంగా గిరిజనులకు 3 ఎకరాల భూమి, రూ. 10 లక్షల దళిత బంధు హామీలు ఏమయ్యాయని కేసీఆర్ పై విమర్శల వర్షం గుప్పించారు. "ప్రతి పేద మహిళకు మోదీ వంటగ్యాస్ సిలిండర్ ఇచ్చారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6వేలు జమ చేస్తున్నాం. ఒడిశాలో పుట్టిన నిరుపేద గిరిజన మహిళను మోదీ.. రాష్ట్రపతిని చేశారు. కాంగ్రెస్ పేదల గురించి మాట్లాడుతుంది కానీ.. పేదల కోసం ఏమీ చేయదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసిందేమీ లేదు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు కొత్త బట్టలు వేసుకుని వస్తారు. 9ఏళ్లుగా మోదీ సర్కారుపై ఎలాంటి అవినీతి ఆరోపణలు



రాలేదు. కేసీఆర్ గిరిజనుల కోసం ఎన్నో హామీలు ఇచ్చారు.. కానీ అమలు చేయలేదు. ఆదివాసీలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామన్నారు.. ఇచ్చారా? దళితులు, గిరిజనుల కోసం మోదీ తొమ్మిదేళ్లుగా ఎన్నో కార్యక్రమాలుచేపట్టారు. కేసీఆర్ మాత్రం పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారు" అని అమిత్ షా విమర్శించారు. "అయోధ్యలో రామమందిరం కట్టాలా? వద్దా? చెప్పండి? అడ్డంకులను అధిగమించి మోదీ సర్కారు రామ మందిరం నిర్మిస్తోంది. ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్‌కు విముక్తి కల్పించింది. సర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించి శత్రువులను తరిమికొట్టింది. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశానని కేసీఆర్ చెబుతుంటారు.. రైతుల ఆత్మహత్యల విషయంలో, అవినీతి విషయంలో తెలంగాణను నెంబర్‌వన్ చేశారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు.. కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుంది. ఎంఐఎం దగ్గర స్టీరింగ్ ఉన్న భారాస సర్కారు అవసరమా?. మోదీ సర్కారు ఉచితంగా టీకాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కరోనా నుంచి కాపాడింది. కొందరికి మాత్రమే ఇచ్చి దళితబంధు గురించి గొప్పలు చెబుతున్నారు. చంద్రశేఖర్‌రావూజీ.. దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైంది. ఆధునిక రజాకార్‌ల నుంచి తెలంగాణను భాజపా మాత్రమే కాపాడుతుంది" అని అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో వచ్చేది మోదీ రాజ్యమేనని .. ఎవరూ ఆపలేరని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. "నిజాం మెడలు వంచి హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కింది. అమిత్ షా ఆధునిక సర్దార్ వల్లభాయ్ పటేల్. కేసీఆర్ నా గురువు.. ఆయన వద్దే భాష నేర్చుకున్నా. రాష్ట్రం బాగుపడాలంటే పేదల రాజ్యం రావాలి. ధర్మానికి అడ్డా.. ఆదిలాబాద్ గడ్డ" అని బండి సంజయ్ అన్నారు. ఆదిలాబాద్?లో జరిగిన ఈ సభలో అమిత్? షాకు తరుణ్?ఛుగ్?, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్?రెడ్డి, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్?, ఈటల రాజేందర్? స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఎన్నికలసైరన్? మోగ డంతో.. పార్టీల ప్రచార హోరు మొదలైంది. ఈసారి ఎలాగైనా అధికార పీఠం దక్కించుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్న భారతీయ జనతా పార్టీ.. ఆ దిశగా ప్రచారం ప్రారంభించింది. గతవారం మోదీ సభలో కార్యకర్తల్లో ఊపు తీసుకొచ్చిన హైకమాండ్.. కేంద్ర హోంమంత్రి అమిత్? షాను తీసుకొచ్చింది. ఆదిలాబాద్?లో ఏర్పాటు చేసిన బీజేపీ జనగర్జన సభ )లో కేంద్ర హోంమంత్రి అమిత్? షా పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమిత్? షాకు తరుణ్?ఛుగ్?, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్?రెడ్డి, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్?, ఈటల రాజేందర్? స్వాగతం పలికారు. ఢిల్లీలో బయలుదేరి సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట నుంచి ఆయన.. నేరుగా ఆదిలాబాద్? చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన జనగర్జన సభలో అమిత్? షా పాల్గొన్నారు. కేంద్రహోంమంత్రి సభ దృష్ట్యా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సాధారణ వాహనాలను దారి మళ్లించారు. ఎస్పీ ఉదయ్?కుమార్? రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును పర్యవేక్షించారు. బహిరంగసభ అనంతరం అమిత్ షా తిరిగి బేగంపేట విమా నాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. 5 గంటలకు హైదరాబాద్ చేరుకుని.. అక్కడి నుంచి ఐటీసీ కాకతీయ హోటల్?కు వెళ్లనున్నారు. సాయంత్రం 6 గంటల వరకు విశ్రాంతి తీసుకొని.. అనంతరం సికింద్రాబాద్? సిక్? విలేజ్?లోని ఓ మందిరంలో నిర్వహించే మేధావుల సమావేశానికి హాజరై సూచనలు స్వీకరించనున్నారు. సాయంత్రం 6.20 గంటల నుంచి 7.20 గంటల వరకు ఈ మేధావుల సమావేశం కేంద్రహోంమంత్రి అమిత్? షా పాల్గొనున్నారు. అనంతరం వారు ఇచ్చే సలహాలు, సూచనలు స్వీకరిం చను న్నట్లు బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమావేశం అనంతరం బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్?కు వెళ్లనున్నారు. రాత్రి 7.40 గంటల నుంచి రాత్రి 8.20 గంటల వరకు పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహిం చనున్నారు. ఇందులో ఎన్నికల వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వానికి అమిత్? షా దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది. రాత్రి భోజనం చేసి.. అనంతరం 9.45 గంటలకు తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు.

# అభినవ సర్దార్ పటేల్ అమిత్ షా

- నిజాం కెసిఆర్ మెడలు వంచడం ఖాయం
- తన గురువు కెసిఆర్ కనిపించడం లేదు
- ఆదిలాబాద్ సభలో బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఆదిలాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:** నిజాం మెడలు వంచి హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. నేడు కేసీఆర్ లాంటి నిజాం మెడలు వంచటానికి వచ్చిన అభినవ సర్దార్ అమిత్ షా అని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జన గర్జన సభలో కరీంనగర్ ఎంపీ సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని రోజులుగా తన గురువు కేసీఆర్ కనిపించడం లేదని, ఆయనకు రక్షణ కల్పించాలని కోరారు. సీఎం కేసీఆర్ తనకు గురువు అని, ఆయన నుంచి తాను భాష నేర్చుకున్నానని చెప్పారు. గత కొన్నిరోజులుగా తన గురువు కేసీఆర్ కనిపించడం లేదని, ఆయనకు రక్షణ కల్పించాలని కోరారు. కేసీఆర్ నిండు నూరేళ్లు బతకాలని, ఆయనను తమకు చూపించాలన్నారు. కేసీఆర్ ను ఆయన కుమారుడు కేటీఆర్ ఏం చేస్తున్నారోనని భయం భయంగా ఉందన్నారు. ఏ వ్యక్తి నాశనాన్ని బీజేపీ కోరుకోదని, సర్వేజనా సుఖినోభవంతు అనేది మన ధర్మమన్నారు. వచ్చేది మోదీ రాజ్యమని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరు అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. గిరిజనులకు పట్టాలు ఇస్తే, వారికి 12 శాతం రిజర్వేషన్లు ఇస్తే బీఆర్ఎస్ కు ఓటు వేయాలన్నారు. ఒకటో తేదీన జీతాలు, ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్లు సరిగ్గా చేస్తే వాళ్లకు ఓటు వేయాలన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే, రైతులకు న్యాయం చేస్తే, మహిళలపై అత్యాచారాలు అడ్డుకునే దమ్ముంటే ఆ పార్టీకి ఓటు వేయాలన్నారు. టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగుల జీతాలు ఆగమయ్యాయి. నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. గ్రూప్ 1 ఎగ్జామ్ వాయిదాల వాయిదాల మీద పడుతున్నాయి. మిగతా ఎగ్జామ్ ల ఫలితాలు రాలేదన్నారు. మోదీ డబ్బులు ఇస్తే బీఆర్ఎస్ తీసుకుని తమ పేరు ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. బీసీ నేత కనుకనే మోదీపై దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. భైంసాలో పీడీ యాక్ట్ పెట్టి ఎంతో మందిని వేధించడం నిజం కాదా అని ప్రశ్నించారు. భైంసాలో విధ్వంసం చేసిన వాళ్లను బజార్లో కొట్టాలన్నారు. ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించాలని, లేకపోతే ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి అధికారాన్ని పంచుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఆదిలాబాద్‌లో 5 నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని అమిత్ షా ధీమాగా ఉన్నారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు ఏ మేలు జరగలేదన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లలో కేవలం సీఎం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని, వారు మాత్రమే బాగు పడ్డారని బండి సంజయ్ పేర్కొన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ తన కుటుంబం కోసమే పని చేశారని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశామని సీఎం కేసీఆర్ చెబుతుంటారని, రైతుల ఆత్మహత్యల విషయంలో, అవినీతి విషయంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 కేసీఆర్ చేశారని అన్నారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుందని ఎద్దేవా చేశారు.

# ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు మోహరించారు. భారాస అనుకూల అధికారుల వివరాల సేకరణకు కమిటీని నియమిస్తున్నాం. కాంగ్రెస్‌పై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తీసుకుంటాం. పింఛన్లు తప్ప కోడ్ అమల్లోకి వచ్చాక ఓటర్లకు నిధులు విడుదల చేయకూడదు. ఐఏఎస్‌ల నుంచి ఎమ్మార్వో వరకు కొందరు అధికారులు.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు" అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు కసరత్తులు

(మొదటి పేజీ తరువాయి)

ఎంసీసీ అమలు ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించి ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదిస్తుందని జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియంత్రణ, అమలుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించడానికి సంబంధిత శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సాధారణ పరిపాలన విభాగానికి చెందిన కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఆ ఉత్తర్వులలో పేరొన్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీ ఎలక్షన్ కమిషన్‌కు ప్రతిపాదించే అంశాలపై కమిటీ సభ్యులు పరిశిలించి తగు నిర్ణయాల కోసం ఎలక్షన్ కమిషన్‌కు ప్రతిపాదిస్తారు.

# బీఆర్ఎస్‌తో సీపీఎంకు ఎలాంటి సంబంధాల్లేవు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో కుల గణన పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుందని, ఇండియా కూటమి మాత్రమే దేశంలో కుల గణన చేయగలదన్నారు. బీజేపీ పార్టీ వ్యతిరేక పార్టీలతో తమకు కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నామని వీరభద్రం తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు అయిన సీపీఎం, సీపీఐలు రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తుల గురించి చర్చలు చేస్తున్న విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లాలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ%?ా% 'బీజేపీ పార్టీ వ్యతిరేక పార్టీలతో కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నాం. మిర్యాలగూడలో సీపీఎం అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాం. దేశంలో కుల గణన పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. ఇండియా కూటమి మాత్రమే దేశంలో కుల గణన చేస్తుంది. తెలంగాణలో బీజేపీ, మజ్లీస్ పార్టీలతో బీఆర్ఎస్ సన్నిహితంగా ఉంటుంది. బీఆర్ఎస్‌తో సీపీఎంకు ఎలాంటి సంబంధాలు లేవు' అని తెలిపారు. 'తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో బీఆర్ఎస్ పార్టీకి వణుకు పుడుతుంది. కాంగ్రెస్ మేనిఫెస్టో మా డిమాండ్లకు అనుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ వల్ల రైతు కూలీలకు కూడా తగిన న్యాయం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీకి ధైర్యం ఉంటే.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తలదన్నే పథకాలను ప్రకటించాలి' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సవాల్ విసిరారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తా

**హైదరాబాద్-(నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్10:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు, అభీష్టం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు నీలం మధు. దుర్గాదేవి పండుగ సందర్భంగా ఈ నెల 16న తేదీ నుంచి మీ బిడ్డనై ఇంటింటికీ వస్తున్నా అని ఆయన వెల్లడించారు. 16 తేదీన కొత్తపల్లిలో బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తానని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా.. ఏ పార్టీ అవకాశం ఇచ్చినా ఆ కండువా కప్పుకుని బరిలో దిగుతా అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ లో ఉద్యమంలో ఒక కార్యకర్తగా జెండా మోసి కష్టపడి పనిచేసామని, బీఆర్ఎస్ పార్టీపై ఇంకా నమ్మకం ఉంది.. ప్రగతి భవనానికి పిలిచి మంత్రి హరీష్ రావు, బండ ప్రకాశ్ లు మాట్లాడినా ఇప్పటి వరకు ఏలాంటి పిలుపు లేదన్నారు నీలం మధు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టికెట్ ఇస్తే పార్టీ గుర్తుపై పోటీ చేస్తా.. లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేస్తానని ఆయన అన్నారు. ఈ నెల 16 తేదీన మీ బిడ్డనై వస్తున్నా.. కార్యక్రమం విజయవంతం చేయండని ఆయన కోరారు. కేసీఆర్ ను స్పూర్తిగా తీసుకుని పనిచేశామని, కానీ వారు ముదిరాజ్ వర్గాన్ని పట్టించుకోలేదన్నారు. గుడ్ మార్నింగ్ పటాన్ చెరు కార్యక్రమంతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

# నార్సింగిలో భారీగా కరెన్సీ పట్టివేత

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్10:** తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడం తో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే పలు చోట్ల భారీ మొత్తంలో నగదు, బంగారం సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో హైదరాబాద్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలలో 3 కోట్ల నగదుని సీజ్ చేశారు. నార్సింగిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ/ 88 లక్షల నగదు పట్టుబడింది. అలానే నిజాం కాళాశాల దగ్గర 7 కిలోల బంగారం, అలానే 300 ల కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అబిడ్స్ లో 7 కిలోల బంగారం, 3 టన్నుల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అలానే వనస్థలిపురంలో రూ/ 4 లక్షల నగదు పట్టుబడింది. కాగా హైదరాబాద్ లోని ఫిలిం నగర్ లో జరిగిన వాహన తనిఖీలలో రూ/ 30 లక్షల నగదు పట్టుబడింది. శంకరపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ/80 లక్షల నగదు పట్టుబడింది. మంగళ్హాట్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా రూ/ 15 లక్షల నగదు పట్టుబడింది. షాద్ నగర్ పరిధిలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు పోలీసులు. ఈ నేపథ్యంలో పోలీసులు మాట్లాడుతూ హైదరాబాద్ లో పలు చోట్ల తినిఖీలు నిర్వహించగా భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి పట్టుబండిందని తెలియ చేసిన పోలీసులు.. ఎవరైనా రూ/ 50 వేలకు మించి నగదు, బంగారం బయటకి తీసుకురావాల్సి వస్తే సరైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలి అని.. అలా లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## కుల వృత్తులు పూర్వ వైభవం

# తీసుకొచ్చిన మహానేత కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కల్లు వ్యాపారాన్ని చిన్న చూపు చూశారు.కానీ కేసీఆర్ ఆనాడే ఉద్యమ సమయంలో చెప్పారు. తెలంగాణ ఏర్పాటు అయితే గౌడ కులస్తులకు అండగా ఉంటాం అన్నారు. అలాంటి కులవృత్తులను పునరుద్ధరించేందుకు సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. గీత కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం పాలసీగా తీసుకొని ఈత వనాలని పెంచుతున్నది. మద్యం టెండర్లలో 15 శాతం గౌడ కులస్తులకు రిజర్వేషన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నం. గత ప్రభుత్వాల కాలంలో నిజామాబాద్ నుంచి ఎంతో మంది పెద్ద నాయకులు పనిచేశారు. జిల్లాకు ఒకటే బీసీ హాస్టల్ ఉండేది. అలాంటిది ఈరోజు 15 బీసీ హాస్టల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మంది బీసీ బిడ్డలకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇస్తున్నాం. తెలంగాణలో ఉన్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు, బీసీల ప్రభుత్వం అన్నారు. ఎన్నికలప్పుడు అనేక పార్టీలు వస్తాయి. వారిని నిలదీయండి. బీఆర్ఎస్ పార్టీగా పని చేశాం కాబట్టి హక్కుగా ప్రజల వద్దకు వస్తున్నాం. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

- బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాకే
- మంత్రి హరీశ్‌రావు ధీమా..

**హైదరాబాద్-(నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్10:** ఈ నెల 15న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎవరెన్ని జిమిక్కులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కార్యకర్తలపై నమ్మకంతోనే కేసీఆర్ తొలి ఎన్నికల సభ ఇక్కడ పెడుతున్నారని తెలిపారు. 2018లో సీఎం హుస్నాబాద్‌లోనే ఎన్నికల ప్రచార బహిరంగ సభను ప్రారంభించి విజయ ఢంకా మోగించారని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు తిండి లేని తెలంగాణ.. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారిందన్నారు. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ అయిందని పేర్కొన్నారు. ఈ నెల 15 న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుందని మంత్రి వివరించారు. హుస్నాబాద్‌లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామ శివారులో ఈనెల 15న జరగనున్న ముఖ్య మంత్రి కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్నిమంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ )పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అసత్య సర్వేల పేరిట అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు గోబల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారని విమర్శించారు. హుస్నాబాద్ ప్రాంతంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా కాంగ్రెస్, బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. గౌరవెల్లి ప్రాజెక్టు ముఖ్యమంత్రి కేసీఆర్ హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్ప వరమని పేర్కొన్నారు. 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్ పెట్టిన ఏ ఒక్క పని చేయలేదని ఆరోపించారు. 2004లో తెలంగాణ ఇస్తామని బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్.. తర్వాత తెలంగాణ ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని మింగేయాలని చూసిందని ఫైర్ అయ్యారు. హుస్నాబాద్‌లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారు. సీఎం కేసీఆర్.. గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్పవరం. తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారు. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారింది. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం నంబర్ వన్ అయింది. ఈ నెల 15 న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుంది. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారని అన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి

# కట్టుబడివున్న మోదీ సర్కార్

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య**

**హైదరాబాద్-(నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్10:** తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ కట్టుబడి ఉందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయ హోటల్లో అమిత్ షా ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణలో 9 లక్షల కోట్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చింది. 3 వందే భారత్ ట్రైన్లు హైదరాబాద్ నుంచి వెళ్తున్నాయి. రింగురోడ్డు తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అవుతుంది. నరేంద్ర మోదీ ఎజెండా వికాస్. నరేంద్ర మోదీని



మరోసారి ఆశీర్వదించండి. తెలంగాణలో మంచి సర్కార్‌ను అందిస్తాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోతే వచ్చే ప్రభుత్వం నడవలేదు. డబ్బుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ టెండర్ వేసింది. ముందుగానే మద్యం టెండర్లు వేసింది. విలువైన భూములు అమ్ముకుంటుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌తో రాజకీయ

# అవగాహన కుదిరింది

(మొదటి పేజీ తరువాయి)

సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల వేళ పొత్తులు అనేవి ఎప్పుడు ప్రసవ వేదన లాంటివేనని నారాయణ అన్నారు. చర్చలు కొలిక్కి వచ్చాక తామే ప్రకటన విడుదల చేస్తామని స్పష్టం చేశారు. పొత్తు, సీట్లపై ఊహాగానాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్?గఢ్?లో 14 చోట్ల సీపీఐ పోటీ చేస్తోందన్నారు. సీపీఐ, సీపీఎం కలిసి వామ పక్షాలు మొత్తం 40 సీట్లలో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. మధ్యప్రదేశ్?లో సీపీఐ 15 స్థానాల్లోనూ, సీపీఎం 14 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నాయని తెలిపారు. అలాగే రాజస్థాన్?లో సైతం సీపీఐ 14 స్థానాల్లోనూ, సీపీఎం 15 స్థానాల్లోనూ పోటీ చేయనుందన్నారు. ఎన్నికల ముందు అధికార పార్టీలు.. అధికారులను బదిలీ చేసుకున్న అంశంపై కేంద్ర ఎన్నికల సంఘా నికి లేఖ రాసినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. "తెలంగాణలో మా ప్రతిపాదన పెట్టాం. మేము ఐదు సీట్లు.. సీపీఎం ఐదు సీట్లలో పోటీ చేయడానికి సిద్ధమయ్యాము. అందుకు సంబంధించిన లిస్ట్?ను మా వాళ్లు వారికి ఇచ్చారు. అందుకు సంబంధించిన విషయాలపై మాట్లాడుతున్నారు. ఇందులో సెంట్రల్? వాళ్లు కూడా జోక్యం చేసుకున్నారు. కేంద్రం నుంచి అక్కడ మాట్లాడాము. రాజా, నేను, అజీజ్? బాషా కలిసి ఏఐసీసీ ప్రెసిడెంట్? మల్లికార్జున ఖర్గేతో చర్చించాము. ఇక్కడ కూడా సీపీఎంతో వేరేగా సీపీఐతో వేరేగా చర్చలు జరిపారు. వాస్తవానికి సీపీఐ, సీపీఎం సీట్లకు తగువు లేదు. ఈ విషయంపై కాంగ్రెస్? పార్టీ స్క్రీనింగ్? కమిటీ చర్చలు జరుపుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు పథకాలను ప్రవేశపెట్టడం అనేది ఎన్నికల ఉల్లంఘన కిందకే వస్తోందని నారాయణ అన్నారు. ఈ విధానాన్ని ఆరు నెలల ముందు నుంచే అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దేశం మొత్తంలో ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాం.. కానీ రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి పొత్తు కుదిరిన చోట అనుకూలంగా ఉంటాం.. లేకపోతే తమకు తామే పోటీ చేస్తామని సీపీఐ కార్యదర్శి నారాయణ చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్? బాషా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థుల దూకుడు




## నియోజకవర్గాల్లో నిత్యం ప్రచారహోరు - మరోమారు ఆశీర్వదించాలని వినతి

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-అక్టోబర్10:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులు దూకుడు పెంచారు. తమ నియోజకవర్గాల్లో నిత్యం ప్రచారహోరుతో సాగుతున్నారు. మరోమారు ఆశీర్వదించాలని కోరుతున్నారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్పీడ్ పెంచారు. తన తండ్రి, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి ఇప్పటికే అన్ని గ్రామాల్లో పర్యటించారు. చేసిన అభివృద్ధి పనులు చెప్పడమేకాదు, భవిష్యత్‌లో తాను చేపట్టబోయే పనుల గురించి చెబుతున్నారు. యువకుడిగా, విద్యావంతుడిగా, డాక్టర్‌గా తనను గెలిపిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. యువకుడిగా, వైద్యుడిగా మంచి పేరు తెచ్చుకున్న కల్వకుంట్ల సంజయ్‌ను గెలిపించేందుకు ప్రజలు కలిసి కదులుతున్నారని ప్రచారం చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఊరువాడా అన్న తేడా లేకుండా కలియ తిరుగుతున్నారు. నియోజకవర్గంలో మొదటి దఫా ప్రచారాన్ని పూర్తి చేశారు. గతంలోనూ ఒకప్పుడు కరువుకు కేరాఫ్‌గా నిలిచిన హుస్నాబాద్, ఇప్పుడు ఎలా మారిందో..? ఎలా అభివృద్ధి జరిగిందో కండ్లకు కట్టినట్లుగా ప్రజలకు వివరిస్తున్నారు. దీంతోపాటు సతీశ్‌కుమార్‌కు సబ్బండ వర్గాలు అండగా నిలుస్తూ ఆశీర్వాదాలు అందిస్తున్నాయి. మద్దతు తెలుపుతూ పలు సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేయగా, ఈ సారి గెలుపు ఖాయమనే ధీమా వ్యక్తమవుతున్నది. చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సైతం అన్ని గ్రామాలను కలియ తిరిగారు నిత్యం ప్రజల్లో ఉంటూ వారితో మమేకమవు తూనే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో సమకూరిన సాగునీరు, తద్వారా పెరిగిన సాగు, వాటి ద్వారా రైతులు పొందుతున్న లబ్ధివంటి అంశాలను వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. జరిగిన అభివృద్ధిని కండ్లారా చూస్తున్న ప్రజలు, సుంకె రవిశంకర్‌ను గెలిపించేందుకు రెడీ అయిపోయారు. జగిత్యాల ఎమ్మెల్యే, అభ్యర్థి డాక్టర్ మాకునూరు సంజయ్‌కుమార్, ఇప్పటికే అన్ని గ్రామాల్లో కలియ తిరిగారు. గ్రామాల వారీగా కుల సంఘాలతో సమావేశాలు పెడుతూ, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూనే, మరోవైపు రాబోయే ఐదేండ్లలో తాను చేసే అభివృద్ధి గురించి చెబుతున్నారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ విషయంలో రైతుల భూములు పోకుండా చూసే విషయంలో మంత్రి కేటీఆర్ ద్వారా హామీ తీసుకోవడంలో ఆయన సక్సెస్ సాధించారు. దీంతోపాటు పెద్ద మొత్తంలో డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభించడంతోపాటు సంజయ్ స్వయంగా వైద్య వృత్తి ద్వారా అందిస్తున్న సేవలు బాగా కలిసి వస్తున్నాయి. ఇటీవల జగిత్యాలలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న సభకు జనం తండోప తండాలుగా తరలి వచ్చారు. ఇక్కడ మంత్రి కేటీఆర్ ప్రతి అంశాన్ని విడమరిచి చెప్పారు. సంజయ్‌కుమార్‌ను గెలిపిస్తే భవిష్యతో ఎలా ఉంటుందన్న విషయాన్ని విప్పి చెప్పిన తీరు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నది. భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు రెడీ అవుతున్నారు. మంథని నియోజకవర్గ అభ్యర్థి, ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్‌పుట్ట మధు విస్తృతంగా పర్యటిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆయన పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రకు అడుగడుగునా అనుహ్య స్పందన వచ్చింది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా, ఇప్పుడు జడ్పీ ఛైర్మన్‌గా నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నట్లు చెప్పారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి మనోహర్‌రెడ్డి తన దైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన తిరిగిన ఆయన, అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు. తాజాగా మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి సభ గ్రాండ్‌సక్సెస్ అయింది. జనం భారీగా తరలి రావడంతోపాటు సభలో మంచి స్పందన కనిపించింది. తిరిగి మిగిలిన ప్రాంతాల్లోనూ బహిరంగ సభలు పెట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు, ఇటీవల మంత్రి కేటీఆర్ నియోజకవర్గంపై వరాలు జల్లుకురిపించడంతో ప్రజల్లో మంచి స్పందన రాగా, బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు అడుగులు వేస్తున్నారు. మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రచారంలో ముందున్నారు. పొద్దుపొడువక ముందే గ్రామాల్లో ఉండి సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఆయన, ఇప్పుడే కూడా అదే పంథాలో ముందుకు సాగుతున్నారు. అందరికంటే ముందుగానే శంకరపట్నం మండలంలో యువగర్జన నిర్వహించి.. ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే దాదాపు అన్ని మండలాల్లో బహిరంగ సభలు నిర్వహించారు. తాజాగా ఇల్లంతకుంట మండలంలో జరిగిన సభకు ముఖ్య అతిథిగా హరీశ్‌రావు వచ్చారు. రసమయి గురించి చెప్పిన మాటలు, అభివృద్ధిలో సాధించిన విజయాల గురించి వివరించిన తీరు ప్రజలను ఆకట్టుకున్నాయి. హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారంలో ముందున్నారు. ప్రతి పథకం కింద ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలను ఆయనే నేరుగా లబ్ధిదారులకు ఇండ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్నారు. ఇదే సమయంలో, ఒక ఎమ్మెల్సీగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే, భవిష్యత్‌లో హుజూరాబాద్ ఎలా అభివృద్ధి చేస్తారో..? చెబుతున్నారు. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి కోరుకంటి చందర్ ప్రచారంలో జోరు పెంచారు. ఇక్కడ బీజేపీలో కీలక నేత కౌశిక్‌హరి బీఆర్ఎస్‌లో చేరడంతోపాటు ఇతర పార్టీల్లోని పలువురు కార్పొరేటర్లు కారెక్కడంతో పార్టీకి మంచి ఊపు వచ్చింది. దీనికితోడు సింగరేణిలో ఇండ్ల పట్టాల సమస్య పరిష్కరించడంలో చందర్ పెద్ద విజయం సాధించారు. వేములవాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎమ్మెల్యేగా తొలిసారి ఈ నియోజవర్గం నుంచి పోటీచేస్తున్నా, ఆయన సొంత నియోజకవర్గం కావడంతో పూర్తి పట్టు ఉన్నది. అలాగే ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెలే చెన్నమనేని రమేశ్‌బాబుతో కలిసి ప్రచార జోరు పెంచారు. తాను గెలిస్తే భవిష్యత్‌లో నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంటుందో..? వివరిస్తున్నారు. ఇప్పటికే ఊరూరా రెండో దఫా ప్రచారాన్ని ప్రారంభించారు.

## సిరిసిల్లలో కేటీఆర్ దూకుడు

- ఇతర పార్టీలకు డిపాజిట్ దక్కదని ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, సిరిసిల్ల-అక్టోబరు10:**

నియోజకవర్గంలో ప్రస్తుత అభ్యర్థి, మంత్రి కేటీఆర్ తిరుగులేని శక్తిగా ఎదిగారు. గత ఎన్నికల సమయంలో 89,009 ఓట్ల మెజార్టీతో రికార్డు సృష్టించారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఇతర పార్టీల నుంచి ఎవరూ పోటీచేసినా డిపాజిట్ దక్కదని బిఆర్ఎస్ ప్రచారం చేస్తున్నది. అయినా మంత్రి కేటీఆర్, తనదైన శైలిలో ప్రచారం చేస్తూనే ఉన్నారు. నిజానికి అందరికంటే ముందుగానే కేటీఆర్ తంగళ్లపల్లి సభలో తన ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులతోపాటు ఇంకా నియోజకవర్గానికి అవసరమైన అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కండ్లారా చూస్తున్న ప్రజలు మరోసారి కేటీఆరే రావాలని కోరుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ ఆశీర్వాదాలు అందించేందుకు సిద్ధమయ్యారు.

## 18న మేడ్చెల్‌లో కేసీఆర్ బహిరంగ సభ

- విస్తృతంతగా ఏర్పాట్లు చేస్తున్న మంత్రి

**నేటి ఫోకస్ న్యూస్, మేడ్చల్-అక్టోబరు10:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో అధికార పార్టీ బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 15నే నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా ఈ నెల 18న సాయంత్రం 4 గంటలకు మేడ్చల్‌లో నిర్వహించే బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటలకు జడ్చర్లలో సభ ముగించుకుని మేడ్చల్‌లో నిర్వహించే బహిరంగ సభకు కేసీఆర్ హాజరుకానున్నారు. మేడ్చల్ మున్సిపల్ అత్వెల్లి శివారులోని ఓ వెంచర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే విధంగా మంత్రి మల్లారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. సీఎం కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయనున్నట్లు తెలిసింది.

## వాహనం ఢీకొని ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ దుర్మరణం

**నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-అక్టోబర్10:**

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన హాలియా మండలం వెంకటాపురంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చోసుకుంది. వివరాల్లోకి వెళ్తే..యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఆరెగూడెంకు చెందిన మధు నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(ఎస్పీఎఫ్) గా పని చేస్తున్నాడు. కాగా, మధు మోటార్ సైకిల్‌పై నల్లగొండ వెళ్తుండగా అతడి బైక్‌ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలపై తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో ఊరట

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**



మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నికకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి 219లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిని కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువ రించారు. 2018లో శ్రీనివాస్ గౌడ్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని రాఘవేంద్రరాజు పిటిషన్ వేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి.. మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని అందులో పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమని, ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోరారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. తీర్పులను నేటికి వాయిదా వేసింది. దీంతో నేడు తీర్పును వెలువరించింది.



## ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది

- ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపు ఖాయం : శ్రీనివాస్‌గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్-అక్టోబర్10:**

ఎన్నటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని ఈ తీర్పు ద్వారా వెల్లడైందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం కొట్టేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సందడి నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మంత్రి ఇంటికి చేరుకుని పటాకులు పేల్చి మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని ప్రధాన పార్టీలకు చెందిన ఇద్దరు నాయకులు వారి అస్తిత్వం కనుమరుగవుతుందని కుట్ర చేసి బీసీల ద్వారానే బీసీ మంత్రి నైనా నాపై కేసు వేయించారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజల హృదయాలను గెలిచి ఓట్లు సాధించి విజయం కైవసం చేసుకోవాలి. కానీ, ఇలా అక్రమంగా కోర్టు కేసుల ద్వారా తప్పుడు మార్గంలో గెలుపు కోసం ప్రయత్నించడం దుర్మార్గం. కనీసం తాగు, సాగు నీళ్లు ఇవ్వని వారిని ప్రజలు చీదరించుకున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని సమస్యలు తీరాయి. మహబూబ్‌నగర్ గతంలో ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ఒకప్పుడు వెనకబడిన జిల్లా ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఓర్వలేక ఆ ఇద్దరు ప్రధాన పార్టీలో ప్రతిపక్ష నేతలు కుట్రతో కేసు వేయించారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు చెందిన నాలాంటి నేతలు ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకుంటే ఓర్వలేక కొందరు కేసుల పేరుతో దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. గత ఐదేళ్లుగా కేసుల పేరిట సోషల్ మీడియాలోనూ దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. జోగులాంబ అమ్మవారు, మన్యం కొండ స్వామి వాటి అశీస్సులు మాపై ఉన్నాయి. తప్పుడు ఆరోపణలు, తప్పుడు కేసులు ఎక్కువ రోజులు నిలబడవని తేటతెల్లమైందన్నారు. నాపై కుట్రలు చేసిన వారి పేర్లను ఆధారాలతో సహా వెల్లడిస్తా. వారు తప్పనిసరిగా జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు.

## తుపాకులు ఉంటే ఇచ్చేయండి

- రాజకీయ నేతలకు సీపీ కీలక ఉత్తర్వులు జారీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**

ఇటీవల ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. సోమవారం కేంద్రం ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. తెలంగాణలో నవం బర్ 30న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల షెడ్యూ విడుదల కావడంతో రాష్ట్రంలో పోలీసు శాఖ అలర్ట్ అయింది. షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిం ది. దీంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో పోలీసులు సోమవారం భారీగా డబ్బులు, బంగారం సీజ్ చేశారు. ఇక, తాజాగా సీపీ సీవీ ఆనంద్ రాజకీయ నేతలకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. తమ దగ్గరున్న వెపన్స్ వెంటనే డిపాజిట్ చేయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 16 లోపు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లలో వెపన్స్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. ఒక వేళ్ల అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న విడుదలై.. అంతా సర్దుకున్నాక.. డిసెంబర్ 10 తర్వాత వచ్చి తమ వెపన్స్ తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం, డబ్బులు పంపిణీ, రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి సాగు

**నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల-అక్టోబర్10:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి గుప్పుమంటోంది. ఎక్కడపడితే అక్కడ గుట్టుగా గంజాయి సాగు చేస్తున్నారు. పోలీసులు ముమ్మర దాడులు చేపట్టగా భారీగా గంజాయి పట్టుబడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరా నగర్ కాలనీలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్న మొహమ్మద్ హైదర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం ఇందిరా నగర్‌లో ఉంటున్న హైదర్ తన ఇంటి ముందు మేకల కోసం వేసిన షెడ్డును ఆనుకొని ఉన్న వెనుక వైపు పాత ఇల్లు గోడల మధ్య ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. అతడు కూడా గంజాయి సేవిస్తూ అమ్ముతున్నాడన్న పక్క సమాచారం తో పోలీసులు హైదర్ ఇంటిపై మెరుపు దాడి చేశారు. ఇంట్లో సోదాలు చేయగా ఒక చిన్న పాటి కవర్ లో ఎండిన గంజాయి ఆకులు, హైదర్ సేవిస్తున్న పొగ గొట్టం స్వాధీనం చేసుకున్నారు. హైదర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా చిన్న తనం నుండి గంజాయి చెట్లు పెంచుతున్నాడని తెలిసింది.ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి హైదర్ తన ఇంటి ముందు తనిఖీలు చేయగా ఈ తనిఖీల్లో ఇంటి వెనకాల సాగుచేసిన 31 గంజాయి మొక్కలు బయటపడ్డాయన్నారు. సిరిసిల్ల రూరల్ సీఐ, తంగళ్లపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు మధు, భాస్కర్ పంచనామా నిర్వహించి మొక్కలను పీకేసి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఇతనిపై గతంలో గంజాయి విక్రయిస్తున్న కేసులు ఉన్నాయని తెలిపారు. హైదర్‌ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మత్తు పదార్థాల సాగు, రవాణాకు పాల్పడితే సహించేది లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 32 కిలోల 204 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని అక్రమంగా రవాణా చేస్తున్న, సేవిస్తున్న వారిని గుర్తించి 41 కేసులు నమోదు చేసి 83 మందిని అరెస్ట్ చేశామని వివరించారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసి మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను, కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా పరిధిలో తరచు గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడంతో పాటు పిడి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి మత్తులో ఎంతో మంది యువత వారికి తెలియకుండానే నేరాలకు పాల్పడి జైలు జీవితం గడుపుతున్నారని చెప్పారు. గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దనీ సూచించారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి లేదా డయల్100 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని జిల్లా పోలీసులు తెలిపారు.గంజాయి కేసులో పట్టుబడి జైల్ జీవితం గడిపి బయటకు వచ్చిన వారిపై నిఘా పెడతామని, గంజాయి కి బానిస అయిన యువకులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి యువత పెడదారి పట్టకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## బంజారాహిల్స్‌లో రూ.3.35కోట్ల హవాలా మనీ పట్టివేత

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**

హైదరాబాద్‌లో భారీగా హవాలా నగదు లభ్యమైంది. రూ.3.35 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నుంచే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నగదును పట్టుకెళ్తున్న వ్యక్తులను, వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకొంటున్నారు. హైదరాబాద్?లోని బంజారాహిల్స్? పరిధిలోని నలుగురు వ్యక్తుల నుంచి భారీ హవాలా మనీ ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారి నుంచి సుమారు రూ.3.35 కోట్ల నగదును బంజారాహిల్స్ పోలీసులు పట్టుకున్నారు. వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డెవిస్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్?లోని నార్త్?జోన్? టాస్క్? ఫోర్స్ తో కలిసి బంజారాహిల్స్? పోలీసులు తనిఖీలు చేపట్టారు. కియా కారును తనిఖీ చేయగా..: ఈ క్రమంలో బంజారాహిల్స్?లోని రోడ్? నంబర్? 3 వద్ద వాహనాలు తనిఖీ చేశారు. పోలీసులకి అనుమానాస్పదంగా ఉన్న కియా కారును తనిఖీ చేశారు. కారులో రూ.3.35 కోట్ల నగదుని గుర్తించారు. ఈ మొత్తాన్ని హవాలా మనీగా నిర్ధారించుకుని.. డబ్బుతో పాటు నలుగురు నిందితులని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా.. ఆంధ్రప్రదేశ్?కు చెందిన చింపిరెడ్డి హనుమంత రెడ్డి, బచ్చల ప్రభాకర్, మండల శ్రీరాముల రెడ్డి, ఉదయ్ కుమార్?లుగా గుర్తించారు. ఇందులో ప్రధాన సూత్రధారి చింపిరెడ్డి అని తేలింది. ప్రధాన నిందితుడు సూచనల మేరకు మిగిలి ముగ్గురు నిందితులు హవాలా మనీ సేకరిస్తారని డీసీపీ తెలిపారు. ఈ గ్యాంగ్ వివిధ ప్రాంతాల్లో డబ్బులను తరలిస్తారని పేర్కొన్నారు. బంజారాహిల్స్?లోని అరోరా కాలనీలోని సాయి కృప బిల్డింగ్?లో ఫ్లాట్ నంబర్? 583ని తమ కార్యాలయంగా మార్చుకుని ఈ దందా నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ గ్యాంగ్ సేకరించిన హవాలా మనీని తమకార్యాలయానికి తీసుకువెళ్తుండగా పట్టుకున్నారని.. ఆ ఫ్లాట్?ని సీజ్? చేశారని తెలిపారు. వారు కోటి రూపాయలకి రూ.25,000 కమీషన్?గా తీసుకుంటున్నారని గుర్తించారు. ఇవాళ ఉదయం ప్రభాకర్ రెడ్డి, హనుమంత్? రెడ్డి కలిసి బేగం బజార్?, గోషామహల్?, నాంపల్లి, జూబ్లీహిల్స్? ప్రాంతాల్లో రూ.3.35 కోట్లు సేకరించారని అన్నారు. పట్టుకున్న నగదు మొత్తాన్ని కోర్టులో సబ్మిట్? చేస్తారని డీసీపీ జోయల్ డెవిస్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాహన తనిఖీలు మరింత విస్తృతంగా చేస్తామని అన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమ బంగారం పట్టివేత

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**

అధికారులు ఎన్ని కట్టుదిట్టమై చర్యలు తీసుకున్న బంగారం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్న కేటుగాళ్లని చాకచక్యంగా పట్టుకుంటున్నారు అధికారులు.అయితే హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం అక్రమ రవాణా కేసులు నిత్యం వెలుగు చూస్తున్నాయి. నిన్న డిటర్జెంట్ సర్ఫ్‌లో బంగారాన్ని ఉంచి అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నించిన స్మగ్లర్స్‌ని కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేశారు. వాళ్ళ దగ్గర నుండి దాదా పు కోటి రూపాయలు విలువ చేసే బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు అధికారులు. అయితే ఈ ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే బంగారం అక్రమంగా రవాణా చేస్తూ ప్రయాణి కుడు అధికారులకు పట్టుబడ్డాడు అనే మరో వార్త శంషాబాద్ విమానాశ్రయంలో మళ్ళీ వెలుగు చూసింది. వివరాలలోకి వేళ్తే.. రియాద్ అనే వ్యక్తి మస్కట్ మీదుగా ఒమన్ ఎయిర్‌లైన్స్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అతను అనుమానాస్పదంగా తిరగడం గమనించిన హైదరాబాద్ ప్రత్యేక బృందం అధికారులు అతనిని విచారించి తనిఖీ చేశారు. 2 బంగారు బిస్కెట్లు, 01 బంగారు చైన్ ఉన్నట్లు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న బంగారం తోపాటుగా అతని వస్తు వులు అలానే అదుపులోకి తీసుకున్న ప్రయా ణికుడిని కస్టమ్స్‌కి అధికారులకు అప్పగించారు.

## పల్లా, ముత్తి యాదగిరిరెడ్డిల మధ్య కుదిరిన సయోధ్య

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జనగామ ఆశావహులతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మధ్య కేటీఆర్ సయోధ్య కుదిర్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని జనగామ నేతలకు కేటీఆర్ సూచించారు. ఈ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపునకు కలిసి పని చేయాలని ముత్తిరెడ్డి పిలుపునిచ్చారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు హుస్నాబాద్‌కు గొప్పవరం

**నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-అక్టోబర్10:**

హుస్నాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. హుస్నాబాద్ కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ ఇక్కడ నిర్వహిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్పవరం అని పేర్కొన్నారు. తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం నంబర్ వన్ అయిందని మంత్రి హరీశ్‌రావు సపేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేయనున్నారు. అదేరోజు సాయంత్రం హుస్నాబాద్‌లో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ హరీశ్‌రావు హుస్నాబాద్‌లో పర్యటించి, సభా ఏర్పాట్లను పరిశీలించారు.



## కేటీఆర్‌ను కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్10:**

ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, శానంపూడి సైదిరెడ్డి, గొంగిడి సునీత, గాదరి కిశోర్‌తో పాటు పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన అంశాలతో పాటు పలు విషయాలపై చర్చించారు. ఈ నెల 16న భువనగిరిలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభపై సమీక్షించారు. ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. సీఎం జిల్లాల పర్యటనకు సంబంధించి నిన్న ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే.

## రూమర్స్‌కు పులిస్టాఫ్ కోసమే..
# సమంత పోస్ట్..



**కాస్త సమయం కుదిరితే** సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటిస్తుంటారు సమంత. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని షేర్ చేస్తుంటారు. తాజాగా సమంతపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఆమె సోషల్ మీడియాలో పెట్టిన స్టోరీ వైరల్ అయింది. సమంతకు పెట్స్ అంటే ఎంత ఇష్టమో తెలిసిందే. తన పెంపుడు కుక్కపిల్ల హ్యాష్‌కు సంబంధించిన ఫొటోలను అది చేసే అల్లరి వీడియోలను అప్పుడప్పుడూ షేర్ చేస్తుంటారు. తాజాగా నాగచైతన్య షేర్‌చేసిన ఫొటోల్లో ఈ కుక్కపిల్ల కనిపించడంతో పలువురు నెటిజన్లు కొత్త చర్చ ప్రారంభించారు. రూమర్స్ క్రియేట్ చేస్తున్నారు.ఈ మేరకు సమంత ఒక కొటేషన్‌ను షేర్ చేశారు. 'దయా గుణాన్ని వ్యూహంగా కాకుండా.. జీవిత మార్గంగా అలవరుచుకునే వారికి హ్యాట్సాఫ్' అని ఉన్న ఫొటోలను ఆమె ఇనస్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది. వస్తున్న రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడం కోసం సామ్ ఈ పోస్ట్ పెట్టిందని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల 'ఖుషి'తో ఆకట్టుకున్న సమంత 'సిటాడెల్' సిరీస్‌లో నటించారు. ఈ సిరీస్ షూటింగ్ పూర్తి చేసి ప్రస్తుతం రిలాక్స్ అవుతున్నారు సామ్.

# నా లైఫ్‌లో వాళ్లు చాలా కీలకం : ఆలియా

**జాతీయ పురస్కారానికి** ఎంపికైన జోష్‌లో ఉన్నారు బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్. హిందీ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్‌గా సాగుతుండగానే హాలీవుడ్‌లో అవకాశం అందుకున్నా రు. 'హార్ట్ ఆఫ్ స్టోన్'తో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆలియా. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ దర్శకులు సంజయ్‌లీలా భన్సాలీ, కరణ్ జోహార్‌ల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు చెప్పారు. ఆలియా మాట్లాడుతూ "నేను పని చేసిన ప్రతి సినిమా నుంచి ఏదో ఒక విషయాన్ని నేర్చుకున్నాను. నేను సెట్ అందరితో కలిసిమెలసి ఉంటాను. అందుకు కారణం షారుక్‌ఖాన. ప్రతి సన్నివేశాన్ని ఎలా అర్థం చేసుకోవాలో ఆయనను చూసే తెలుసుకున్నా. నాపై ప్రభావం చూపిన వ్యక్తుల్లో షారుక్ ఒకరు" అని తెలిపారు. తను పని చేసిన దర్శకుల గురించి కూడా ఆలియా మాట్లాడారు. "గంగూబాయి కాఠియావాడి' సినిమా కోసం మొదటిసారి సంజయ్‌లీలా భన్సాలీతో కలిసి పనిచేశాను. ఆయన సినిమా సెట్‌కు కొత్త ప్రపంచాన్ని తలపిస్తుంది. అక్కడ ప్రతి సందేహానికి జవాబు దొరుకుతుంది. కెమెరా ముందు ఏదైనా చేయగలమనే ధైర్యం వస్తుంది. ఎంతో స్వేచ్ఛ లభిస్తుంది. గౌరవం అనేది కరణ్ జోహార్ నుంచి నేర్చుకున్నా. ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవడం నేర్చుకున్నా. వీళ్లిద్దరూ భిన్నమైన భావజాలాలు కలిగిన వ్యక్తులు కానీ నా జీవితంపై ఎంతో ప్రభావం చూపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరిద్దరూ నా మెంటర్స్'. ఇద్దరూ నాకెంతో కీలకం" అని ఆమె అన్నారు. ఈ ఏడాది రణ్‌వీర్ సింగ్‌తో నటించిన 'రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ' మంచి విజయాన్ని సాధించింది. అతిథి పాత్రలో నటించిన 'హార్ట్ ఆఫ్ స్టోన్' కూడా చక్కని విజయం సొంతం చేసుకుంది.



# అతనొక మోసగాడు



**బిగ్‌బాస్-7 ఉల్టా** పుల్టా సీజన్లో ఐదోవారం ఎలిమినేషన్ పూర్తయింది. ఆదివారం డబుల్ ఎలిమినేషన్ జరిగింది. గౌతమ్, శుభశ్రీ రాయగురు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే తాను ఎలిమినేట్ కావడానికి అమర్‌దీప్ కారణమని, అతనొక మోసగాడని శుభశ్రీ చెప్పింది. హౌస్ నుంచి బయటకు వచ్చిన ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకుంది. "హౌస్‌లో చాలారోజులు ఉంటాననే నమ్మకంగా ఉన్నా. ఇంత త్వరగా ఎలిమినేట్ అవుతానని అనుకోలేదు. గత రెండు వారాలుగా బాగా ఆడాను. అందరితోనూ ఫ్రెండ్లీగా ఉన్నా. షోలో నా పెర్‌ఫార్మెన్స్ బయటకు ఏం వెళ్లిందో.. ఏం వెళ్లలేదో తెలియదు. టాస్కుల పరంగా చాలా ఫోకస్‌గా ఉన్నా. ఇప్పుడు హౌస్‌ను చాలా మిస్ అవుతున్నా. ముఖ్యంగా డీలక్స్ రూమ్‌లో నేను రెడీ అయ్యే కార్నర్ ప్లేస్‌ను మాటిమాటికి గుర్తొస్తుంది. అందరూ అక్కడికే వస్తారు. మొదటి నుంచి అమ్మాయిలే ఎలిమినేట్ అవుతున్నారు. చివరకు మేం ముగ్గురమే మిగిలాం. ఈ వారం కూడా అమ్మాయే ఎలిమినేట్ అవుతుందని ఊహించలేదు. తేజ, శివాజీ, అమర్‌దీప్‌లలో ఒకరు ఎలిమినేట్ అవుతారని అనుకున్నా. ఎలిమినేషన్ కారణంగా నా మనోభావాలు దెబ్బతిన్నాయి"అని నవ్వుతూ చెప్పింది శుభశ్రీ."నిజం చెప్పాలంటే అమర్‌దీప్ వల్ల నేను ఎలిమినేట్ అయ్యా. చాలా సిల్లీ రీజన్స్‌తో నామినేట్ చేశాడు. హౌస్‌లో ఉన్నన్ని రోజులు అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉన్నా. ఎవరితోనూ నేను ట్రాక్ నడపలేదు. గౌతమ్, ప్రిన్స్ యావర్ ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. బడ్డీస్ టాస్క్‌లో గౌతమ్ కాస్త స్వార్థపరుడిగా అనిపించాడు. ఇంటి నుంచి వచ్చిన లెటర్ త్యాగం చేయాల్సి వచ్చినప్పుడు 'నువ్వు ఏడుస్తున్నావు కాబట్టి, నేను ఇచ్చేస్తా' అనడం మొదలు పెట్టాడు. గౌతమ్‌తో కలిసి టాస్క్‌లో పాల్గొనడం నాకు మైనస్. ఎందుకంటే తను లెటర్‌ను త్యాగం చేయడానికి సిద్ధపడలేదు. 'నువ్వు చేయొచ్చు కదా' అన్నట్లు మాట్లాడాడు. అతడు చేయలేనిది నేను చేస్తాననే నమ్మకంతో ఆ పని చేశా. అనవసరంగా గౌతమ్‌ను బడ్డీగా ఎంపిక చేసుకున్నా. గౌతమ్ ఆడించినట్లు ఒక బొమ్మలా నేను ఆట ఆడలేదు. నన్ను ?సవ్ చేసినా, ఎలిమినేట్ చేసినా జనాల చేతిలోనే ఉన్నది. ప్రిన్స్ యావర్ నమ్మకస్తుడు. బిగ్‌బాస్‌లో గ్రూప్ గేమ్ ఆడుతూనే ఉంటారు. సందీప్ మాస్టర్ వాళ్లను లీడ్ చేస్తారు. అమర్‌దీప్, ప్రియాంక, శోభ ఈ నలుగురూ కలిసి ఆడతారు. ఫిజికల్ టాస్క్‌ల్లో స్త్రీ, పురుషులు సమానం కాదు" అని చెప్పుకొచ్చింది.

## కోర్టులో ఆదిపురుష్‌కు
# ఉపశమనం

**ప్రభాస్ శ్రీరాముడిగా ఓం రౌత్** దర్శకత్వం వహించిన "ఆదిపురుష్ చిత్రం విడుదలకు ముందు, తర్వాత ఎన్నో వివాదాలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉందనీ, రామాయణంలో పాత్రలను వక్రీకరించారని కొందరు కేసులు పెట్టారు. తాజాగా వాటన్నింటినీ కొట్టేస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. రామాయణం ఇతివృత్తంగా రూపొందిన ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలు మతానికి సంబంధించిన కొందరి మనోభావాలు దెబ్బ తీ?సలా ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. పాత్రల పేర్ల విషయంలో కూడా పలువురు విమర్శించారు. హనుమంతుడి సంభాషణల విషయంలో అభ్యంతరం వ్యక్తం చేస్తూ చిత్ర నిర్మాతపై కేసులు పెట్టారు. ఈ చిత్రంపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చాక.. ఏ విషయంలోనూ విచారణలు అవసరం లేదు. వీటికి ముగింపు పలకండి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై వివిధ కోర్టులో జరుగుతున్న వాదనలు అన్ని వ్యర్థమైనవని కోర్టు పేర్కొంది. ఈ వివాదంపై జరుగుతున్న విచారణలన్నీ అనవసర మైనవని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ సోమవారం వ్యాఖ్యానించారు.

